# సురాసురవర్తనం

– చావా శివకోటి

శ్రీ రాఘవం దశరాత్మజమ(ప్ర)మేయం అజానుబాహూ అరవింద దళాయు(తా)క్షం రా మం అవి(రా)య్యంగా వినిపిస్తూంది గానం.

తూరుపు రేఖలు తెలతెలవారు(తు)న్నాయి.

ప్రశవవ భారాన్ని మోస్తున్నట్ల(ుం)ది సూర్యోదయం.

పల్లెపాటు నుంచి పక్షుల కిలకి(ల)గా రావాలు బయటపడ(ు)తున్నాయి.

చరాచరవర్తనం పగటి వను(గ)శించేందుకు సమాయత్తమౌతూంది.

వరదాచారిగారు నిష్ఠాను సరణ(లో) తలమునకలయి రాసాలయపు సింహద్వారం తెల చాడు. తల(పు)లకున్న ఘంటల నిరఘం ఘారావటం మంద్రంగా ప్రస్ఫుటంగా వినిపించింది. ఆనాదం (విన)పడడంతోటే రోమాంచితమై పోతాడ వరదాచారి. మూలవిరాట్లు వైపుగా దృష్టిపోతుంది. అదిగో రఘురా(మ)ుడు సీతాలక్ష్మణ అంజనేయ సహితుడై కొలువుదీరి ఉన్నాడు సింహ(ద)్వారాన్ని తెరచిన వరదాచారి ని చూసి చిరునవులోలొకిస్తూ వరద తెల్లవారిందటయ్యా అప్పుడే వచ్చావు అ న్నట్లుగా అనిపించి చేతు(ల)త్తి నమస్కరించి శ్రీరామ(ప్ర)భూ అంటూ గర్భాలయంలో ప్రవే(శి)ంచి సాష్టాంగపడి రామపాదాలను మునివ్రేళ్లతో మెల్లిగాతాకి అయో(ధ్య)రాముని నిజపాదాలు తాకినంతగా ఇదయిపోయి లేచి ఉత్సాహ(ం)గా దైవందిన కార్యక్రమాలు ప్రారంభించేవాడు.

గుడిసేవ పూర్తియిందాకా వర(దా)చారిగారికి అంతా రామమయంగానే కనిపిం చేది.

ఇవ్వాలా అంతే.

సీతమ్మ తల్లి ముఖాన నుంచి గంధపు మరకలు కనిపించి అయ్యో అనుకుంటూ ఆమెదాపుకెళ్లి పరిశీలనగా చూసి గంధమే ఆరిపోలేదు తడితడిగ ఉంది అనుకొ(ం)ని రాములవారివైపు కో(ప)ంగ చూశాడు.

ఏమిటా కోపం అన్నట్లుగా క(ని)పించాడు రాములవారు.

ఇదేం వ్యాయమయ్యా రామా (ఈ) ఇల్లాలి చెక్కిలిపైన రాత్రనగా పడిన గంథపు మ రకల్ని (తు)డవ లేకపోయావు. ఆవిడను చూడు ఎలా చిన్నబుచ్చుకుని కూర(్చు)ని ఉందో చోద్యం చూస్తూ ఆటపట్టించాలనిపించిదా అంగవస్త్రా(న్ని) తడిచేసి మరకల్ని తుడిచి ఇదిగో మా దొడ్డమ్మ ఇలా ఉండాలి అన్నాడు.

రాముని ముఖాన మందర ద(ర)హాసం కనిపించింది.

ఇంతలో పంచాక్షరయ్య వచ్చా(డ)ు. ఆలయాన్ని శుభ్రపరచేందుకు.

ఇదిగో త్వరగా కానియ్. ఇల ఆలస్యమైతే ఎలా దైవకార్యం కదా అని బిందె ని తీసుకుని తెచ్చే(ం)దుకు వారు వైపుగా బయలుదేరాడు.

మెట్లు దిగాక దగ్గరగానే ఉంది వాగు.

వాగు వడ్డున కూర్చుని బిందెను తోమి శుభ్రంగా కడిగి వాగులో వెరి గాడు. మోకాళ్ల లోకు పైవనకొచ్చిన తరువాత నీళ్లు తెప్పకొట్టి బిందెనీళ్లలో ముంచాడు. నీరు నిండున్న శబ్దం వినిపిస్తూంది.

'దండం పూజారయ్యా' అన్న కాటికాపరి రాములు మాట వినిపించింది.

తలపైకెత్తాడు వరదాచారి మాట వినిపించిన వైపుగా.

రాత్రల్లా కాట్లో కాలక్షేపం చేసి ఇంటికి వస్తున్నట్లుంది. వాగు దాటుతూ కనిపించాడు రాములు. వడివాగు నుంచి వినిపించిన యన్న మాట రాముడి మా టలు.

'ఎక్క(డ)డిమంచి?' అడిగాడు వరదాచారి. తెలిసినా నన్ని రాత్రులు నేనుండే చోటునుంచి అన్నాడు రాములు

'ఇప్పుడా రావడం.' 'వచ్చిన కట్టె పూర్తిగా కాలాలి కదా మల్లబడ్డది. రెండుసార్లు పైకిలేగిసిం ది. దాన్ని అదుపు చేయటానికి నానా తిప్పలయింది. బ్రతికుండగనే కాదు పూ జారయ్యా చచ్చినాక కూడా కొందరు చికాకు పెడతారు.' అన్నాడు వస్తున్న రాముల్ని పరిశీలనగా చూశాడు వరదాచారి. వాడిపై దాలపై కూడా. ఆల యంలోని రాముడి ముఖంలో కనిపించిన దరహాస రేఖలాంటి మచ్చ ఒకసారి ఉ లిక్కిపడ్డాడు. నుంచి నీళ్లబిందెను అలాగే పట్టుకుని మళ్లీ ఒకసారి రాముడి ముఖాన్ని పారచూశాడు.

వాడివేమీ గమనించకమనే గుడిదిక్కుగా వాగు దాటాడు. వరదాచారి బింద ఎత్తుకుని వడ్డుకొచ్చాడు.

నడుస్తూ దోవవైపుగా చూశాడు.

రాములు గోంగడి భుజాన వేసుకోని కట్టె తాలుస్తూ పెద్ద పెద్ద అంగలేస్తూ వెళ్తూండటం కనిపించింది.

వనిలో రామయ్య తండ్రిలో కనిపించే దరహాసం కనిపించమేటి? అనే ప్రశ్న మెదిలి ఇంతింతే వటుడింతే అన్నట్లుగా ఎదిగి ఎదురు తిరిగింది సమాధానం మెదలలే దు.

'ఆ రాముణ్నే అడుగుతాను' అని సమాధాన పరిచుకొని నడిచాడు.

గుడి దాపుకొచ్చి మెట్లవైపుగా చూశాడు.

మేట్లు దిగుతూ కనపించాడు రాములు.

వరదాచారికి దూరంగా ఆగి 'పూజారయ్యా దండమెట్టుకోని పోతండ. నువ్వు గు డిని సుద్దిజేసనంక నేవొచ్చి దండమెడితే మైల పడతదంటవుగా గందుకే ముందెత్తు క ఎల్లి పోతన్న' అని వెల్లిపోయాడు.

ఇప్పుడు అదే దరహాస రేఖ వాడి ముఖంలో కొట్టొచ్చినట్లు కనిపించింది వరదా చారికి. బిందెను శుభ్రంగా పట్టు ందకు జారి పడుతుందేమోనన్న భయం  ా డా కల్గింది. బిందె ు భద్రంగా పట్టుకొని ఆలయంలోకి చేరు ున్నాడు.

పంచాక్షరయ్య ఆలయా ు పూర్తిగా శుభ్రపరచి వరదాచారికి ముఖద్వారం వద్ద ఎదురుపడ్డాడు.

'పంచాక్ష రాముడిక్కడికి వచ్చాడా' అనడిగినాడు ఆతృతగా. అసలెక్కడికి వెళ్లాడని అవ్వా ు పంచాక్షరయ్య గర్భాలయంలోని రాముని చ యూస్తూ మన రాముల వారు కారయ్యా పిచ్చుడా కాటికాడుండే రాములు.

'రాలేదు' 'మరివాకు గు మెట్లు దిగుతూ కనిపించాడు కదా'

'ఏమో ఇక్కడకు మాత్రం రాలేదు' అంటే ఎక్కడికాకా వచ్చినట్టు అనుకుంటూనే పూజాకార్యక్రమం ప్రారంభించాడు. పంచాక్షరయ్య పూలూపత్రీ పసుపు కుంకుమ గంధతా అందరు నాగువైపుకు వ డిచాడు.


సీతారాముల్ని మనస్ఫూర్తిగా అలంకరించేసరికి వరదాచారికి గంట పట్టిం ది.

ఎప్పుడు కొత్తదంపతుల్లా నిత్యనూతనంగా కనిపించారు. ఆనందహేల పై కొంచెం ఈర్ష్యకూడా కల్గింది.

బాల్యబ్రహ్మచారి వయసప్పటినుంచి ఇదే సేవలో ఉన్నా వరదాచారి.

ఇప్పుడు గుడి మెట్లెక్కుతుంటే మోకాళ్లతో కలకలు ప్ర భస్తునాయి. శరీరం అనేక మార్పుల కు లోనయింది. ఇంట గంపెడు సంసారముంది. ఈలుబా ధలు మితిమీరి పెరిగి అయినా ఈ శ్రీరాముడు మాత్రం ప్రతిలానే అదే మొల కవచ్చు చిద్విలాసంగా ఉన్నాడు. ఏ మార్పూ ఆయన్ను తాకలేదు. అం ణలో పూర్తయ్యాక కళ్లు అంతగా కనిపించని ఈ వయసులో నా అదే ధ రహాసం.

అందుకే వరదాచారికి రాముడిపై కొద్దిగా కోపం క ఒక్కోసారి.



నేను కాలగర్భంలో కలిసిపోయినా నువ్వా మొలకనవ్వు వదలక స్థిరంగా ఉండి పోయే వాడనే కదా ఇన్ని రోజులు గానకు దాసాన దాసుడిగా చేస్తున్న సేవ అంతా నిరుపయోగమే కదా అసలు నువ్వేమనుకుంటున్నావో చెప్పు అని అడగా లనిపించి గుడి, తలుపులు మూసేముందు తదేకంగా ఆయన్ని చూస్తూ నిల్చుండిపోయాడు.

ఎంతకు ఆయన చూపు అర్థమయ్యేదికాదు

సరేలే అనుకొని మ్రొక్కి బయటకొచ్చేవాడు

గుడి గంటలు మ్రోగినాయి.

వచ్చేజనం వైపు చూశాడు వరదాచారి.

ఇవ్వాళ్ల కార్తీకపౌర్ణమి. అమ్మవారి పూజకు దాతల పేర్లు వచ్చినయి.

'త్వరగా తెమలాలి' అనుకోని దీపధూపాలంకరణ పూర్తిచేసి టెంకాయకొట్టి చేతి క్రింద పనిచేసే సుబ్రమణ్యం ఇంకా రాలేదు. అన్నట్లుగా చూశాడు చుట్టూ రా వస్తూ కనిపించాడు సుబ్రమణ్యం

శఠం తీర్థం ఉన్న కామకల పాత్రాన్ని సుబ్రమణ్యానికి అప్పగించి గంట మ్రోగించి గర్భగుడి నుంచి బయటకడుగు పెట్టాడు.

సీతారాముల దర్శనం కోసం జనం రద్దీ మొదలయింది

ఇంతలో ఒక తలపాగా ఆసామి వగరుస్తూ వచ్చి వరదాచారిని సమీపించి దండంపెట్టి

'ఇక్కడ పూజారిగారెవరు?' అడిగాడు.

'నేనే' అన్నట్లుగా తల ఊపాడు.

'ఇవ్వాల అమ్మవారి పూజ ఉందటగదా మీ అమ్మవారి పేరు కూడా కలిపి అర్చన చేయించండి' అన్నాడు.

'గోత్రం పేరు చెప్పండి' అన్నాడు.

'కౌండిన్యసగోత్రం' అన్నపూర్ణమ్మ అన్నాడు.

పేరూ గోత్రం వ్రాసుకుని పదైమూడు రూపాయలు అవుతది ఇవ్వు అన్నాడు రశీదు చేతపట్టుకోని వరదాచారి.

బారెడు పొద్దెక్కి కనిపిస్తూంది ఎండ.

గతితప్పని ప్రయాణీకులు సూర్యచంద్రులు అనుకున్నాడు.

రొండిని ఉన్న పైకంతటి లెఖపెట్టి తిరిగిలెఖపెట్టి ఆరు రూపాయలు తక్కువున్నాయి. అన్నాడు తలపాగా ఆసామి.

బాబూ ఒక్కపైసా తక్కువ ఉన్నా అర్చనలోకి మా అమ్మగారి పేరు చేరదు. మేముగా ఏమీ చేయలేం. దేవలయాధికార్ల నిర్ణయం. అది పట్టే ప్రకారం ముడుపు రావాల్సిందే అన్నాడు.

'పూజారి బాబూ మాది వానవతలు దిబ్బ. ఇవ్వాల కార్తీకపౌర్ణమి పుణ్యదినం . ఇప్పుడు నేనింటి దాకా వెళ్లిరావటం కుదరదు. రేపిచ్చేస్తాను పూజజరిపించు.' అన్నాడు బ్రతిమాలుతున్నట్లుగా.

'నేనేం చేయగలనో చెప్పాన.' అంతే అన్నాడు వరదాచారి కఠినంగా. లోనికడుగులేస్తూ దిగులు పడిపోయి లోపల కనిపిస్తున్న రాముడ్నొకసారి చూసి మెట్లు దిగి వెళ్లిపోయాడాతలపాగా ఆసామి.

అన్నపూర్ణమ్మ గారి పేరు. ఆవేళ అర్చనలోకి రాలేదు.

వరదాచారి నడుస్తున్నాడు. దర్శనకు వేళవుతూంది.

నడక వేగం పెంచాడు.

రాత్రిపనికాక ప్రక్క ఊళ్లోనే ఉండిపోవాల్సి వచ్చింది. అయినా గుణకొయ్యలు (చుక్కలు) రాకముందే దోవనపడ్డాడు.

ఊరు దాపుకొస్తోంది. మొదట శ్మశానం ఆ తరువాత వాగు.

శ్మశానంలో చితి ఒకటి కాలుతూ కనిపించింది.

రాములిక్కడనే ఉంటాడు. అనుకున్నాడు వరదాచారి.

అనుకుంటూనే అటుగా పరిశీలనగా చూశాడు.

మండుతున్న చితి వెనక చేతిలో కట్టెలు సంచేస్తూ రాములు కనిపించాడు. బాగా దగ్గరయిన తరువాత ఇంకా ఇద్దరు ప్రక్కనే కనిపించారు. మాట దాపుకు వచ్చాక రాముల్ని పలకరించాలనిపించింది వరదాచారికి. ఇంతలో వారి మాటలు వినిపించినాయి. ఒక్క క్షణం ఆగాడు.

రాములు చితిని సరిగ్గ ఎగదోసి పై కట్టెను అణిచి ప్రక్కనున్న వారిదాపుకొచ్చి ఇక మీరు వెళ్లిపోవచ్చు అన్నాడు.

మండుతున్న చితివైపు కళ్లతో ఒక్కసారి చూసి వెనక్కి మళ్లారిద్దరూ నాల్గు అడుగులు వేశారు.

'ఇదిగో నా పైసలివ్వకుండానే వెళ్తున్నారు' అన్నాడు రాములు

ఆగారు.

రాములు వైపుగా వచ్చి ఎంత అన్నారు ఏడుపుగొంతుకలతో

తొమ్మిది రూపాయిలు

అమ్మో తొమ్మిదా మంచివాడని తెల్సిగనుక ఊర్కే మోసకొచ్చాం. బ్రతికుండగా అతని మంచితనం మనస్సులో మెదిలి కంటతడిపెట్టాం. అంతపైకం నా దగ్గర లేదు అన్నాడు బేలగాచూస్తూ.

బాబులూ ఆపలు కాటికున్న నియమం ప్రకారం పైసలివ్వంది నిప్పంటించం. అంతా పూర్తి చేశాను ఇప్పుడు డబ్బు లేదనడం నబబేనా అన్నాడు రాములు.

నా దగ్గర అయిదు రూపాయిలున్నాయి అన్నాడు రెండోవాడు

'రొండున్నర రూపాయిలిత్తు తీసుకో నా దగ్గర ఉంది అన్నాడు మొదటివాడు.

ఆరు రూపాయిలున్నాయి కదా చాలు ఇటివ్వండి. కాటివన్నుకు సరిపోతయి. అనాధశవం అంటున్నారు కధా నాకు రావల్సినది అక్కరలేదు అని పైకం తీసుకుని రొండెలో డబ్బు దట్టుకున్నాడు. ఆ ఇద్దరూ రాములికి నమస్కారం చేసి శ్మశానాన్ని వదలినడచారు .

తిరిగి చితివైపు అడుగులు వేసాడు రాములు.

రాములులోని మానవతా భావం మంత్రముగ్ధుణ్ణి చేసింది.

వృత్తి ఏదైతేం మనస్సు గొప్పదైతే చాలు అనుకున్నాడు.

నాల్గు రూపాయిలు తక్కువైతే ఆలయంలో పూజజరపకూడదు ఆ హక్కు నిత్యం పూజ చేసే నాకులేదు. అనిపించింది నడుస్తుంటే మనస్సంతా పిండినట్లు మెలితిరిగింది.

అడుగులు మందంగా పడినయి ఆగి.

రాములివైపు ఒకసారి చూశాడు.

చితిమంటల వెలుగులో కూడా అదే మొలకనవ్వు.

వాడు గుడిలో రాముడు కాడు గదా అనిపించింది.

ఒళ్లు ఝల్లుమంది. ఆ జలదరింపులో పూజవేళ గుర్తుకొచ్చింది

అడుగులు గుడివైపు వడిగా పడినయి.